శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## మృతదేహాలు బంధువులకు అప్పగింత

**బిట్రగుంట, అక్టోబరు 12 ప్రభాతవార్త** కోవూరుపల్లి జాతీయ రహదారి సమీపంలోని కడనూతల చెరువు వద్ద రోడ్డు అంచుల్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సుబ్బరాజు, రామానాయుడు మృతదేహాల్ని శవ పరీక్ష అనంతరం గురువారం వారి బంధువులకు అప్పగించినట్లు బిట్రగుంట ఎస్ఐ శేఖర్‌బాబు తెలిపారు. ఏలూరు జిల్లా పెదనెంద్ర కొలనుకు చెందిన సుబ్బరాజు, తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం వేములూరుకు చెందిన రామానాయుడులు తిరుమలలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శించుకునేందుకు ఈ నెల 6వ తేదిన వారి స్వగ్రామాల నుంచి పాదయాత్రగా బయలుదేరిన విషయం తెలిసిందే. అయితే దురదృష్టవశాత్తు కడనూతల చెరువు వద్ద రోడ్డు అంచుల్లో వేసవి తీవ్రతతో విశ్రాంత తీసుకుంటుండగా ఒంగోలు వైపు వెళ్తున్న లారీ ఆగివున్న కంటైనర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.

## బీజేపీ చేపట్టే ప్రతి పథకం ప్రజలకు ఉపయోగకరం



**కోవూరు, అక్టోబర్12 ప్రభాతవార్త :** కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సి. వంశీధర్‌రెడ్డి అన్నారు. కోవూరులో గురువారం మండల అధ్యక్షుడు రఘురామయ్య ఆధ్వర్యంలో నాభూమి-నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఆజాద్ కీ అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఈ 75 సంవత్సరాల స్వాతంత్ర్య సమరయోధుల జ్ఞాపకార్థం దేశం యావత్తు ప్రతి ఇంటి నుంచి సేకరించిన మట్టితో ఢిల్లీలో ఉద్యానవనాన్ని తయారు చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి మోడీ ఏ పని చేసినా.. ఏ పథకం ప్రవేశపెట్టినా అది దేశ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేలా చరయడమే ఆయన గొప్పదనమన్నారు. ఈ సందర్భంగా సేకరించిన మట్టిని ప్రత్యేక పాత్రలో ఏర్పాటు చేసి ఢిల్లీకి పంపే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎం. రమేష్, రాఘవేంద్ర, కె. శ్రీనివాసులు, అశోక్‌రెడ్డి, మునిరత్నం నాయుడు, నగేష్, భాస్కర్, యశ్వంత్ సింగ్, నాగరాజు, రమణారెడ్డి, మల్లికార్జున, తదితరులు ఉన్నారు.

## పురందేశ్వరికి సజ్జల బహిరంగ క్షమాపణ చెప్పాలి



**నెల్లూరు అక్టోబర్ 12, ప్రభాతవార్త-వైద్యం** కేంద్రం పంచాయతీలకు ఇస్తున్న నిధులను జగన్ పక్కదారి మళ్ళిస్తున్నాడని, దానిపై తక్షణమే సీఐడీతో విచారణ జరిపించాలని కేంద్రాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధ్రీశ్వరిపై, వైసీపీ మంత్రి సజ్జల అవాకులు చవాకులు పేలుతున్నాడని తక్షణమే ఆమెకు బహిరంగ క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ బోర్డు మెంబర్ జి భానుప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన విలేఖరుల సమావేశంలో భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురంధ్రీశ్వరిని కేంద్ర నాయకులు ఏపీకి సరైన నాయకత్వం కావాలనే ఆలోచనతో అన్నివిధాలా పరిశీలించి ఆమే కరెక్టు అని నిర్ణయం తీసుకున్న తరువాత రాష్ట్ర పగ్గాలు ఆమెకు అప్పగించడం జరిగిందన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి రాష్ట్రంలో అన్ని శాఖల మంత్రిగా తానే ఉన్నట్లు ప్రతిదాంట్లో జోక్యం చేసుకుంటున్నాడని మండిపడ్డారు. జగన్‌మోహన్‌రెడ్డి ఆయన పార్టీ నేతలు ఓటమి భయంతోనే కావాలనే ప్రతిపక్షనేతలను, మీడియాను ఇబ్బందులకు గురి చేస్తున్నారని భానుప్రకాష్ విమర్శించారు. జగన్ పరిపాలనను ప్రజారంజకంగా చేసే వ్యక్తి అయితే ప్రజలతో మమేకం అయ్యేందుకు నేరుగా ప్రజల్లోకి వెళ్ళాలని పరదాల మాటున ప్రయాణించడం కాదని ఎద్దేవా చేశారు. సీఎం ఏదైనా కార్యక్రమానికి వెళ్ళాలంటే ఆ ప్రాంతంలో ఉండే ఇతర పార్టీల నేతలను నిర్భదించడం ఏమిటన్నారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందో లేదో కూడా తెలియడం లేదని, సోషల్ మీడియాలో ఒక వ్యక్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక పోస్టును పెట్టాడని పోలీసులు 200 కిలోమీటర్లు వెళ్ళి అతనిని అరెస్టు చేయడం చూస్తూంటే ప్రజల వారి వారి హక్కులను వైసీపీ కాలరాస్తోందని దుయ్యబట్టారు. జగన్ అధికారంలోకి వచ్చేనాటికి అతి తక్కువ అప్పులో ఉన్న ఏపీ నేడు లక్షలాది కోట్ల రూపాయలు అప్పుల్లోకి వెళ్ళిందన్నారు. దీంతో సగటున ప్రతి కుటుంబంపై ఏడాదికి రూ.1లక్షా 50 అదనంగా భారం పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని అనేక పరిశ్రమలు వస్తుంటే, వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలకి కమిషన్లు ఇవ్వలేక వెనుతిరుగుతున్నారని భాను ఆరోపించారు. రాష్ట్ర పరిపాలన మద్యం వచ్చే ఆదాయం మీదే కొనసాగుతోందని ఇందులో ఏ మాత్రం అబద్ధం లేదని, ఇది నిజం కాదాని సజ్జలని సూటిగా ప్రశ్నించారు. సజ్జల నీకు ఏ మాత్రం దమ్ముంటే జగన్‌కి చెప్పి మద్యపాన నిషేధించగలవాని సవాల్ చేశారు. జగన్‌కి కొడాలి నాని లాంటి బూతులు మాట్లాడేవాళ్ళు కావాలని అలాంటి ఇతరలను బూతులు తిడుతుంటే జగన్ ముసిముసి నవ్వులు నవ్వుకునే శాడిస్ట్ అన్నారు. వైసీపీ పార్టీ బూతుల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని మార్చేసిందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లేదని, వైసీపీ రాజ్యాంగం నడుస్తోందని పోలీసులు ఏ కేసు పెట్టాలన్నా వైసీపీ నేతలు చెప్పిన సెక్షన్‌ని పెడుతున్నారన్నారు. కొంతమంది పోలీసులు వైసీపీ పార్టీకి తొత్తులుగా మారి ప్రతిపక్షాలు, మీడియా, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా ఎక్కడా డిజిటల్ వ్యాపారాలు చేస్తున్నా, ఈ రాష్ట్రంలో ప్రత్యేకించి మద్యంలో విక్రయాలను డబ్బులు ఇచ్చి కోనుగోలు చేయిస్తున్నారని అవి డబ్బులు ఎక్కడికి పోతున్నాయో సజ్జల సమాధానం చెప్పగలడాని ప్రకాష్‌రెడ్డి ప్రశ్నించారు. జగన్ చేస్తున్న అరాచకాల వల్ల ఆయన పార్టీలో గెలిచిన రఘురామకృష్ణంరాజు, ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలే కాక ఎంతోమంది ఇతర పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని వారిని నువ్వు ఆపగలవాలని ప్రకాష్‌రెడ్డి సజ్జలని ఉద్దేశించన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ఇస్తున్న పథకాలపై జగన్ తమపార్టీ పేరు తన ఫోటోను వేయించుకుని అవి తను ఇచ్చినట్లుగా ప్రజలకు చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నాడని వాటిని ప్రశ్నించినందుకు పురంధ్రీశ్వరిని ఇష్టమొచ్చినట్లు మాట్లాడాడని వెంటనే ఆమెకు క్షమాపణ చెప్పకుంటే సజ్జలని ఊరికే వదిలిపెట్టబోమన్నారు. అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్న వైసీపీ నేతలను వారికి తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులను ఎట్టి పరిస్థితుల్లో వదలబోమని భానుప్రకాష్‌రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి సురేంద్రరెడ్డి, కిసాన్‌మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, గడ్డం విజయకుమార్, యర్రబోలు రాజేష్, యాకసిరి ఫణిరాజు, గుత్తా అశోక్‌నాయుడు, బట్టె శ్రీనివాసులు, దాసరి రాజేంద్రప్రసాద్, కుడుములు గిరికుమార్‌గౌడ్, చిలకా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## 15నుండి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

## -24న కన్యకాపరమేశ్వరి అమ్మవారి నగరోత్సవం



**నెల్లూరు, అక్టోబరు12 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్‌పేట లో వెలసి ఉన్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఈనెల 15నుండి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను అత్య ంత వైభవంగా నిర్వహించనున్నామని దేవస్థాన గౌరవాధ్యక్షులు, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాద్ తెలిపారు. నగరంలోని స్థానిక అమ్మవారి ఆలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 15వ తేదీ కలశస్థాపన, సాయంత్రం భవాని అలంకారంతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయని, 16న భాలాత్రిపుర సుందరి అలంకారం, 17న 600 కేజీల స్వీట్స్‌తో అమ్మవారికి అన్నపూర్ణ అలంకారం చేయనున్నామన్నారు. 18న లక్ష గాజులతో రాజరాజేశ్వరి అలంకారం, 19న ముత్యాల చీరతో గాయత్రి అలంకారం, 20న పుస్తకాలు, పెన్నులతో సరస్వతి దేవి అలంకారంలో అమ్మ దర్శనం ఇవ్వనుందన్నారు. 21న 500 కేజీల వెండి పట్టీలతో ధనలక్ష్మీ అలంకారం, 22న 40వేల నిమ్మకాయలతో దుర్గాదేవి అలంకారం, 23న గజలక్ష్మీ అలంకారం, 24న ఉత్సవాలతోపాటూ అమ్మవారికి నగరోత్సవాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. 25న వసంతోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని, వైశ్యకుల గురువు, వైశ్యగురు మఠం హాల్దీపూర్ వామనాశ్రమ మహాస్వామీజీ ఆధ్వర్యంలో ఈ వేడుకనలు కన్నుల పండుగలా చేపట్టనున్నామని స్పష్టంచేశారు. అమ ్మవారి భక్తులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనితీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఉత్సవాలను విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు శ్రీరామ్ వెంకటసురేష్, కార్యదర్శి సోమిశెట్టి రమేష్‌బాబు, కోశాధికారి వి.ఈశ్వర మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు పేర్ల జనార్ధన్‌రావు, కమిటీ సభ్యులు కనుమర్లపూడి కళ్యాణి, మేడా కామేశ్వరరావు, రాజగోపాల్, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అక్క చెల్లెమ్మకు సొంత ఇంటి కల నిజం



**వెంకటాచలం అక్టోబర్ 12 ప్రభాతవార్త** నవరత్నాలలో పేదలందరికి ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా అక్క చెల్లమ్మలకు సొంత ఇంటి కల సహకారం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దఎత్తున ఇండ్ల స్థలాలు మంజూరు చేసి రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల ఇండ్లు పూర్తి చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలంలోని జగనన్న కాలనీలో గృహ మహోత్సవ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కుర్మనాద్, తిరుపతి ఎంపి గురుమూర్తి, శాసనసభ్యులు మహిదర్‌రెడ్డి, కావలి శాసనసభ్యులు ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి, చంద్రశేఖర్‌రెడ్డి, తో కలిసి జగనన్ గృహ మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో కోట్ల రూపాయాల విలువ చేసే స్థలాలను పేద ప్రజలకు ఇండ్ల పట్టాల రూపంలో అందించి గృహాలను పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు. ఇల్లులేని పేద కుటుంబాలు ఉండకూడదన్న ఒక మంచి ఆలోచనతో ఒకే సారి 30 లక్షల పై చిలు గృహాలను మంజూరు చేసి ఆంధ్రరాష్ట్ర చరిత్రలో ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఇల్లు నేర్మించడంతోపాటు సంపూర్ణ హక్కులను కల్పించేలా లబ్దిదారులతో రిజిష్ట్రేషన్ చేసి ఇవ్వడం చరిత్రలో మొదటి సారి అని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను నెరవేరస్తు పేదల ఆలోచనే ఆశయాలను నెరవేర్చే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని అన్నారు. నెల్లూరు కి కూతవేటు దూరంలో ఉన్న వెంకటాచలం లేవుట్‌ను ప్రతి పక్షనాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేద వాడి సొంత ఇంటి కల నెరవేరకూడదనే లక్ష్యంతో అనేక సార్లు కోర్టులకు వెళ్లి స్టేలు తీసుకొని రావడం జరిగిందని అన్నారు. ఎవ్వరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పేద వాడి సొంత ఇంటి కల నెరవేర్చి గృహ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం చూసి ప్రతిపక్షనాయకులు ఓర్వలేక అసత్య ఆరోపణలుఏ చేయడం దురదృష్టకరమని అన్నారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ పిడి నాగరాజు, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు నాయకులు జిల్లా వైసిపి ఉపాధ్యాక్షులు మందల వెంకటశేషయ్య. ఎంపిపి కవిత, ఉప ఎంపిపి కోదండరామిరెడ్డి, మోహన్‌నాయుడు, పెంచలయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను మరింత వేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి



**నెల్లూరు అర్బన్, అక్టోబరు 12, ప్రభాతవార్త** జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను మరింత వేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుండి వర్చువల్‌గా సమావేశమై రీసర్వే, జాతీయ రహదారులు, మార్క్‌ఫెడ్ గోడౌన్‌లకు భూ సేకరణ, వ్యవసాయ శాఖకు సంబంధించి పీఎం కిసాన్ పోర్టల్లో లబ్దిదారుల లోన్ లింకేజి పెండింగ్, ఈ క్రాప్ బుకింగ్, సీసీయర్ సీ కార్డ్స్ జారీ, కౌలు రైతులకు లోన్ మంజూరు, డైరీ డవలప్‌మెంట్, జగనన్నకు చెబుదాం తదితర అంశాల పురోగతి చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి ఇన్‌ఛార్జి కలెక్టర్ కూర్మనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించి గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్స్ ప్రభుత్వం నిర్ధేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియపై కూడా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని స్టోన్ ప్లాంటేషన్, భూ హక్కు పత్రాలను కూడా త్వరితగతిన పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అసైన్డ్ భూములకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీసీఆర్సీ కార్డులు కలిగిన కౌలు రైతులుకు వెబ్ ల్యాండ్ లింకేజి చేసిన వారికి బ్యాంకు రుణాలు అందజేసేలా చూడాలన్నారు. జగనన్న పాల వెల్లువ పథకం ద్వారా అమూల్ సంస్థకు పాలు అందజేస్తున్న రైతులకు విరివిగా రుణాలు అందించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, డ్వామా పీడీ వెంకటరావు, పశు సంవర్ధకశాఖ జేడీ కోటేశ్వరరావు, డీపీఓ సుస్మిత, జిల్లా సహకార శాఖాధికారి సుధాభారతి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ హనుమాన్ ప్రసాద్, పంచాయతీ రాజ్ ఎస్ఈ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హైవేపై దొంగతనాలు చేస్తున్న దొంగలు అరెస్ట్



**కావలి, అక్టోబరు 12 ప్రభాతవార్త** హైవేపై దొంగతనాలు చేస్తున్న ఆరు మంది దొంగలను కావలి రూరల్ పోలీసులు చాకచక్యంగా పట్టుకొని అరెస్ట్ చేసినట్లు కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. వారి వద్ద నుండి 3 లక్షల 30 వేల రూపాయల సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కావలి డిఎస్పీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ వెంకట రమణ మాట్లాడారు. బోగోలు మండలం కప్పరాళ్ళతిప్ప గ్రామానికి చెందిన బోగిరి ఆకాష్, బోగోలు మండడలం కోవూరుపల్లి గ్రామం అంబేద్కర్‌నగర్‌కు చెందిన విడవలూరు, బోగోలు మండలం విశ్వనాథరావుపేటకు చెందిన జలచిత్ర ధనుష్, అదే మండలం కప్పరాళ్ళతిప్ప గ్రామానికి చెందిన బాణాల చిన్న, బాణాల యాబోబ్, ఆకుల కుమార్‌లు హైవేపై దొంగతనాలు చేస్తుండేవారని తెలిపారు. వీరిని కావలి సమీపంలోని బ్లూమూన్ డాబా హోటల్ వద్ద కావలి రూరల్ పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. వారి వద్ద నుండి 3 లక్షల రూపాయలు విలువ చేసే పల్సర్ మోటార్ సైకిల్స్, ఒక సెల్ ఫోన్, 12 వేల రూపాయల నగదు, నేరానికి ఉపయోగించిన కారు మొత్తం 3 లక్షల 30 వేల రూపాయల సొత్తు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ నెల 7వ తేది మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఈ దొంగలు కారులో బయలుదేరి గౌరవరం డాబాల వద్ద హెచ్‌పి పెట్రోల్ బంకు ఎదురుగా జాతీయ రహదారి -16పై చెట్ల కింద లారీని ఆపుకొని తమిళనాడుకు చెందిన డ్రైవర్ పి.మోహన్ నిద్రపోతుండగా వారు లారీ క్యాబిన్ ఎక్కి అందులో వున్న సెల్‌ఫోన్, సీట్ కింద వున్న డబ్బులు తీసుకుంటుండగా డ్రైవర్‌కు మెలకువ వచ్చి వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించాడన్నారు. వారు కత్తి తీసి చంపుతామని బెదిరించగా లారీ డ్రైవర్ భయపడి పారిపోయాడన్నారు. దొంగలు సెల్‌ఫోన్, నగదు తీసుకొని పారిపోయారన్నారు. లారీ డ్రైవర్ కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడన్నారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కావలి డిఎస్పీ పర్యవేక్షణలో కావలి రూరల్ ఎస్ఐ ఉత్తర్వుల మేరకు దర్యాప్తులో భాగంగా వాహనాల తనిఖీ చేస్తుండగా బుధవారం కావలి రూరల్ ఎస్ఐ సుమన్, రూరల్ పోలీసులు బ్లూమూన్ డాబా హోటల్ వద్ద దొంగలను అరెస్ట్ చేశారన్నారు. వారి వద్ద నుండి 3 లక్షల రూపాయలు విలువ చేసే పల్సర్ మోటార్ సైకిల్స్, రెడ్మీ సెల్‌ఫోన్, 12 వేల రూపాయల నగదు, నేరానికి ఉపయోగించిన కారు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కావలి డిఎస్పీ వెంకట రమణ పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో రూరల్ ఎస్ఐ సుమన్ పాల్గొన్నారు.

## టిడ్కోగృహ సముదాయాలను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 12, ప్రభాతవార్త** నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కేటాయించబడిన ఏపీ టిడ్కో గృహాల నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కమీషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. స్థానిక వెంకటేశ్వరపురం, అల్లీపురం ప్రాంతాల్లోని 365, 430 స్క్వేయర్‌ఫిట్‌లు గృహాలకు సంబంధించి నిర్మాణ పనుల పురోగతిని హౌసింగ్ విభాగం అధికారులతో కలిసి గురువారం కమీషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేతుల మీదుగా త్వరలో ప్రారంభానికి సిద్ధమైన టిడ్కో గృహాల్లో అన్ని మౌలిక వసతులను కల్పించి లబ్దిదారులకు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. టిడ్కో గృహ సముదాయాలకు అవసరమైన రోడ్లు, మంచినీరు, విద్యుత్ డ్రైను కాలువలు, వీధి దీపాలు, పచ్చదనం, రవాణా సౌకర్యాలు, ఇండ్లకు విద్యుత్ కనెక్షన్లు, ఇంట లోపల వైరింగ్‌లు, ట్రాన్స్‌ఫార్మర్స్, మురుగు నీటి శుద్ధి కేంద్రానికి డ్రైను నీటి పైపులైన్ అనుసంధానం తదితర మౌలిక సదుపాయాలను రానున్న 15 రోజుల్లో కల్పించాలని సూచించారు. గృహాలు తీసుకునేందుకు అయిష్టత చూపిన లబ్దిదారుల స్థానంలో కొత్త వారిని ఎంపిక చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నోటీసులు జారీ చేసిన పిదప స్పందించని లబ్దిదారులను అనర్హులుగా పరిగణించి, అర్హులైన కొత్త లబ్దిదారులకు అవకాశం కల్పించాలని అందు నిమిత్తం తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలోనగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్‌కుమార్, ఈఈ సంజయ్, ఈఈ చంద్రయ్య, టిడ్కో ఈఈ శాస్త్రి, ఏపీఎస్‌పీడీసీఎల్ డీఈ నగర పాలక సంస్థ హౌసింగ్ విభాగం అదికారులు, సచివాలయాల అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ టోర్నీకి ఆతిథ్యం ఆదాని వరల్డ్ స్కూల్



**ముత్తుకూరు, అక్టోబర్12, ప్రభాతవార్త** ఆదాని వరల్డ్ స్కూల్ 2023-24 సంవత్సరానికి గాను సిబియస్‌సి క్లస్టర్ -7 క్రీడలకు అతిథ్యం ఇస్తుందని ఆదాని వరల్డ్ స్కూల్ ప్రిన్సిపల్ సిరియాల సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెకండరీ ఎడ్యుకేషన్ సిబిఎస్ఈ క్లస్టర్ లేదా జోనల్ స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహిస్తుంది. ఇందులో క్రీడా నివేదికగా కృష్ణపట్నం ఆదాని వరల్డ్ స్కూల్ లో సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సిబిఎస్ఈ క్లసర్ గేమ్‌ల జాబితా ప్రకారం 2023 అక్టోబర్ 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఈ సంవత్సరం క్లస్టర్-7 అండర్-19 ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఆదాని వరల్డ్ స్కూల్లో నిర్వహించడం జరుగుతుందని ఇందులో 65 నుంచి 70పాఠశాలల నుంచి 1000నుంచి 1200వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సిబిఎస్ఈ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొంటారని విద్యార్థుల ప్రవీణ్యతను అలాగే వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ఆధునిక జీవితంలో క్రీడలకు ముఖ్యమైన స్థానాన్ని ఇస్తుందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.

## డాక్టర్ కర్నాటి రోహిత్‌ని సత్కరించిన విశ్వబ్రాహ్మణ సేవా సంఘం



**కావలి రూరల్, అక్టోబరు 12 ప్రభాతవార్త** : కావలి ప్రాంత ప్రజలకు విశిష్ట వైద్య సేవలందిస్తున్న ఎపివివిపి డాక్టర్స్ జెఎసి స్టేట్ ప్రెసిడెంట్, ఎపిజిఇఎఫ్ స్టేట్ జాయింట్ సెక్రటరీ, ఆరోగ్యశ్రీ నోడల్ అధికారి డాక్టర్ రోహిత్ కర్నాటి జన్మదినం సందర్భంగా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం బాధ్యులు ఘనంగా సత్కరించారు. కావలి పట్టణ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పుత్తూరు సుధా ఆచారి, ప్రధాన కార్యదర్శి తల్లం నరేంద్ర ఆచారి, కోశాధికారి అన్నవరపు శ్రీనివాసులు ఆచారి, కమిటీ పెద్దలు గురువారం డాక్టర్ రోహిత్‌ని కలిసి పూలబొకె అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పోరాడి సాధించిన సమాచార హక్కు చట్టానికి 18 సంవత్సరాలు

**కావలి రూరల్, అక్టోబరు 12 ప్రభాతవార్త**: పాలనా సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని పోరాడి సాధించిన సమాచార హక్కు చట్టానికి 18 సంవత్సరాలు అని లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలిపారు. కావలి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మాలకొండారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పరిపాలనలో పారదర్శకత ఏర్పడి అవినీతికి తావులేని స్వచ్ఛమైన సేవలు అందేందుకు ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసుకోవాల్సిన బాధ్యత పౌరసంస్థలు, పౌరుల మీద వుందన్నారు. ఐఎఎస్ అధికారి అరుణరాయ్, క్రేజీవాల్,అన్నాహాజారే, జయప్రకాష్ నారాయణ్ లాంటి ఎంతో మంది పోరాడి సాధించిన ఈ చట్టం 2005 అక్టోబరు 12న కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. అడిగిన సమాచారాన్ని ఈ చట్టం ద్వారా 30 రోజుల్లో ఇవ్వాలన్నారు. దీన్ని నిర్లక్ష్యం చేసినా, ఉద్వేశపూర్వకంగా జాప్యం చేసినా 250 రూపాయల నుండి 25 వేల రూపాయల వరకు అపరాధ రుసుము వేస్తారని తెలిపారు. ప్రభుత్వం సమాచార హక్కు చట్టంపై జిల్లాల్లో కమిటీలు వేసి పటిష్టంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు శేషమ్మ, ఉపాధ్యాయులు సుకుమార్, మాలకొండయ్య, హరికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యమే జగనన్న సురక్ష ధ్యేయం



**వరికుంటపాడు,అక్టోబర్ 12,ప్రభాతవార్త** : రాష్ట్రంలో ఉన్న ప్రజల ఆరోగ్యమే జగనన్న సురక్ష కార్యక్రమ ధ్యేయం అనీ తోటల చెరువుపల్లి గ్రామ సర్పంచ్ పేర్ణంపాటి పెద్దమౌలాళి,సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు అన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష లో భాగంగా మండలంలోని తోటలచెరువుపల్లి సచివాలయ పరిధిలో ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి,ఈఓఆర్డి సికిందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ద మౌలాలి మాట్లాడుతూ వైద్యంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టింది దివంగతనేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనీ,108,ఆరోగ్యశ్రీ పథకాలతో ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించారన్నారు.ఆయన భాటలోనే తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరెన్నో సంక్షేమ పథకాలతో ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తు న్నారన్నారు. మహాత్మగాంధీజి కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేస్తూ జగనన్న నడుస్తూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముగింటకే పరిపాలన అందిస్తున్నారనీ కొనియాడారు.అనంతరం మందుల కిట్ల ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమము లో మాజీ ఎఎంసి డైరెక్టర్ దాసరి యర్రా ఓబయ్య, ఎంపిటిసి సభ్యురాలు పగడాల లక్ష్మమ్మ,మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ జిలానీ భాష,మండల జెసిఎస్ కన్వీనర్ బొద్దు వెంకటేశ్వర్లు రెడ్డి,తూర్పు చెన్నంపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి,పంచాయతీ కార్యద ర్శులు గడ్డం సంపూర్ణ,సురేష్,సిహెచ్‌వో రాజశేఖర్‌రాజు,పిహెచ్ఎన్ సుశీలమ్మ,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కళావ తి ,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు,ఇతర వైద్య సిబ్బంది ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప పాదయాత్రను జయప్రదం చేయండి



**వింజమూరు, అక్టోబర్12, ప్రభాతవార్త**: మాదిగల విశ్వరూప పాదయాత్రకు సంఘీభావంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు గురువారం వింజమూరు ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మల్లెల తిరుమలేశు అధ్యక్షతన విశ్వరూప పాదయాత్ర కరపత్రాలను జిల్లా కన్వీనర్ గోసాల సుధాకర్ మాదిగ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చేపడుతున్న మాదిగల విశ్వరూప మహా పాదయాత్రను జయప్రదం చేయాలన్నారు. అక్టోబర్ 7నుండి నవంబర్ 7వ తేదీ వరకు అలంపూర్ నుండి హైదరాబాద్ వరకు జరిగే మహాపాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నవంబర్‌నెలాఖరులో జరిగే విశ వ్వరూప మహాసభను విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మాదిగ పల్లెకు విశ్వరూప మహాపాదయాత్ర కరపత్రాలను ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల నాయకులు గ్రామ గ్రామాన ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమ విజయవంతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పి సీనియర్‌నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎంఎస్ జిల్లా కోకన్వీనర్ మందాసుజాత, ఎమ్మార్పీఎస్ నాయకులు నందిపోగు వెంగళరావ్, ఎంఎస్‌పి మండల కన్వీనర్ నీలం శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు పందిటి రాజేంద్ర, గంగపట్ల ప్రసన్న, చెంచుల రాకేష్, సుధీర్, గంగపట్ల రవీంద్ర, అంకి ఓబులేశ్ , పవన్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రాజేంద్రరెడ్డికి మాతృవియోగం



**వింజమూరు, అక్టోబర్12, ప్రభాతవార్త**: వింజమూరు లోని కొత్తూరు నివాసి ప్రముఖ కార్డియాలజిస్ట డాక్టర్ కర్నాటి రాజేంద్రరెడ్డి తల్లి వనమ్మ బుధవారం సాయంత్రం మృతిచెందారు. ఆమె కొంత కాలంగా అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న డాక్టర్ మాశిలామణి , స్థానిక వివిధ పార్టీల నాయకులు గురువారం ఆమె మృతదేహానికి నివాళులర్పించారు.

## ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం



**వింజమూరు,అక్టోబర్12,ప్రభాతవార్త**: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా కొనసాగుతుందని జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్యలు, సొసైటీ చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సచివాలయం-5 పరిధిలో ఎంపిడిఒ రాజేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమాన్ని కోరుకొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈకార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఎంతో మంది పేద, ధనిక, మధ్య తరగతి వారు తేడా లేకుండా మెరుగైన వైద్యసేవలు పొందవచ్చన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మురళీధర్, డాక్టర్ సాయి తేజశ్విని, డాక్టర్ లక్ష్మీమౌనిక, డాక్టర్ మణిగండన్, సి.హెచ్.ఒ గిరికుమారి, సూపర్‌వైజర్ ఝాన్సీ, వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్లు వెంకటేశ్వర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు శివరాణి, మానస, నాగమల్లీశ్వరి, శ్రీలక్ష్మి, ఉష, సునీత, జానకి, మాళవి, అఖిల, విజయలక్ష్మి, ఎఎన్ఎంలు శిరీష, సుజాత, గ్లోరీ, సుగుణ, రాధ, కాశమ్మ, షాకీరా, ముసీనా, విజయమ్మ, చిన్నయ్య, గురవయ్య, మల్లిఖార్జున, అంగన్‌వాడీ కార్యకర్తలు, అన్ని శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి సంపూర్ణ ఆరోగ్యం



**సైదాపురం, అక్టోబర్ 12, ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి కుటుంబానికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మండల ఏవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. మండల పరిధిలోని లింగసముద్రం గ్రామంలో వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో పురుషోత్తం శివకుమార్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి కుటుంబానికి రూపాయి ఖర్చు లేకుండా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. లింగసముద్రం గ్రామ విలేజ్‌క్లీనిక్ పరిధిలో ఉన్న సుమారు 430మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, వారిలో 120మందికి జగనన్న కంటి వెలుగు ద్వారా కంటి పరీక్షలు, 62మందికి ఆర్థో, 24మంది విద్యార్థులక జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి అదే విధంగా 16మంది గర్భిణీ బాలింతలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం గ్రామ సర్పంచ్ వరప్రసాద్‌రాజు, పంచాయతీ కార్యదర్శులు ముఖేష్, పోలయ్య, వైద్యులు జనార్ధన్, శ్రావణి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేదల సంపూర్ణ ఆరోగ్యానికి సురక్ష



**దుత్తలూరు(వరికుంటపాడు),అక్టోబర్12,ప్రభాతవార్త** : పేద ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి ప్రభుత్వం నడుంబిగించిందనీ దుత్తలూరు మండల జెడ్పిటిసి సభ్యురాలు లెక్కల లక్ష్మీకాంతమ్మ,మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి లు అన్నారు.మండలంలోని నాయుడు పల్లి సచివాలయ పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక క్యాంపును నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపులను ప్రతి ఒక్కరూ సద్వినీయోగం చేసుకోవాలన్నారు.ప్రజా శ్రేయస్సు కోసం వైకాపా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమములో ఎంపిడిఓ సాయి ప్రసాద్ ,జెసిఎస్ కన్వీనర్ వెంకటేశ్వర్లు రెడ్డి,నేతలు లెక్కల మాలకొండారెడ్డి,కలిచప్పిడి వెంకటేశ్వర్లు,ఓబులమ్మ, వెంగయ్యవెంగల్‌రెడ్డి, విజయ్‌రామిరెడ్డి, మాలకొ ండారెడ్డి,చైతన్యకుమార్‌రెడ్డి,వైద్యాధికారి ఆయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## డైట్ కళాశాలలో కొనసాగుతున్న రోల్‌ప్లే ఫ్లోక్ డ్యాన్స్ పోటీలు




**ఇందుకూరుపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త** : మండలంలోని పల్లిపాడు డైట్ కళాశాలలో నిర్వహిస్తున్న రోల్‌ప్లే ఫ్లోక్ డ్యాన్స్ పోటీలు కొనసాగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ తెలిపారు. గురువారం నిర్వహించిన పోటీలకు పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు. 13శుక్రవారం నిర్వహించే పోటీలకు అర్హులు రావచ్చని తెలిపారు. ఎంపికైన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు సెలెక్ట్ చేస్తామని కార్యక్రమ ఇన్‌ఛార్జి బోయదాసు తెలిపారు.

## మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి ఔదార్యం

**ముత్తుకూరు,అక్టోబర్12,ప్రభాతవార్త**: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి పేదవాడికి వైద్యం అందాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఒక నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అదే జగనన్న ఆరోగ్య సురక్ష అన్నారు.గురువారం తాళ్లపుడి పంచాయతీలో సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.క్యాంపుకు దూర ప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులు,వికలాంగులకు ప్రత్యేకంగా ఆటోలు ఏర్పాటు చేసి క్యాంపు దగ్గరుండి పరీక్షలు నిర్వహించి మందులతో పాటు భోజనాలు కూడా ఏర్పాటు చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సర్వే పల్లి నియోజకవర్గ ప్రజలకు అండదండలగా ఉంటున్నారన్నారు.నియోజకవర్గంలో ఏ కష్టం వచ్చినా నేనున్నా నంటూ భరోసా ఇస్తున్నారన్నారు.ఈ మెడికల్ క్యాంపులో 550మందికి వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు.అధికారులు,వాలంటీర్లు ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు.ఈ క్యాంపులో అంగన్వాడీ ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో రుచికరమైన తినుబండారాలు ఏర్పాటు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్‌కుమార్, ఈవోఆర్డి హేమంత్,మండల ఎంపీపీ గండవరం సుగుణ,పంచాయతీ కార్యదర్శి రాజేష్ ,మామిడిపూడి సర్పంచ్ కాకి మస్తానమ్మ,తాళ్లపూడి గ్రామ ఉపసర్పంచ్ అల్లంపాటి గోపాల్,సచివాలయ కన్వీనర్ దువ్వూరి హరికృష్ణ,పద్మనాభరెడ్డి,గౌస్‌భాషా,సుధీర్,అల్లంపాటి నాగరాజు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష



**అనంతసాగరం,అక్టోబర్12,ప్రభాతవార్త**: ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద, ధనిక తేడా లేకుండా ప్రజల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తుందని జెసిఎస్‌కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి పేర్కొన్నారు. అనంతసాగరం మండలం లోని పడమటికంభంపాడులో ఎంపిడిఒ ఎ.మధుసూధ న్‌రావ్ ఆధ్వర్యంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భ ంగా జెసిఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి ఆలోచన చేయలేని అనూహ్యమైన సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పేద , ధనిక తేడా లేకుండా ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. 328మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెయ్యల సంపూర్ణ, ఎంపిటిసి సభ్యులు నాగిపోగు రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారిని కలిసిన అచ్చెన్నాయుడు పట్టాభిరామిరెడ్డి



**నెల్లూరు అక్టోబర్ 12, ప్రభాతవార్త-వైద్యం** : రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆయనతోపాటు టీడీపీ నెల్లూరు నియోజకవర్గ సీనియర్ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామరెడ్డిలు గురువారం విజయవాడలో ఎన్నికల అధికారి ఛాంబర్‌లో ముకేష్‌కుమార్ మీనాను కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారికి ఓటర్ల జాబితాలకు సంబంధించి ఆయనకు ఫిర్యాదు చేశారు. ఏకంగా ప్రతిపక్షాల ఓటర్లను జాబితా నుండి తొలగిస్తున్నారని ఆరోపించారు. అక్రమాలు చేసి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని దానిని అడ్డుకోవాలని ఆయనని కోరినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. ఫిర్యాదుకు ముకేష్‌కుమార్ మీనా సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు



**సిద్దవరం(రాపూరు),అక్టోబరు12ప్రభాతవార్త**: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా రాష్ట్రంలోని ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందుతున్నట్లు రాపూరు మండల వైఎస్ఆర్‌సిపి ఆధ్యక్షుడు పాపకన్ను దయాకర్ రెడ్డి తెలిపారు. గురువారం రాపూరు మండలంలోని సిద్దవరం సచివాలయంవద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంచం పెంచలయ్యతో కలసిపాల్గోన్న దయాకర్ రెడ్డి వైద్య పరిక్షలను నిర్వహించుకున్న వారికి జగనన్న ఆరోగ్య సురక్ష కిట్‌లను తిరుపతి జిల్లా వైసిపి కార్యవర్గ సభ్యుడు కయ్యూరు చెంచురామి రెడ్డి,పెంచలకోన మాజీ చైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి,మజీ సర్పంచ్ కయ్యూరు మురళీమోహన్ రెడ్డి, వైసిపి నేతమూరంరెడ్డి మధుసూధన్ రెడ్డిలతో కలసి అందజేశారు. ఈ సందర్బంగా సినియర్ నేత కయ్యూరు చెంచురామి రెడ్డిమాట్లాడుతూ రాష్టంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా వుండాలన్న సంకల్పంతోముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైద్యులను ప్రజల ఇంటి వద్దకే పంపి ఆరోగ్య పరిక్షలను నిర్వహించే బృహత్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా రాష్ట వ్యాప్తంగా ఇప్పటికే 3 కోట్ల మందికి పైగా ప్రజలకు వైద్యసేవలు అందించినట్లు తెలిపారు. దీంతో పాటు రాష్ట వ్యాప్తంగా ప్రజలకు అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ ప్రసాద్,యంఇఒ 2 జిలానీ బాషా, వేపినాపి పిహెచ్‌సివైద్యులు డాక్టర్ ప్రమీలా రాజకుమారి, డాక్టర్ సూర్యధర్మేంద్ర,వేపినాపి పిహెచ్‌సి వైద్య సిబ్బంది, పంచాయితీ కార్యదర్శి చెంచయ్య, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులున్నారు.

## చంద్రబాబుతోనే కుటుంబ ఆర్థికాభివృద్ధి సాధ్యం



**నెల్లూరు అక్టోబర్ 12, ప్రభాతవార్త-వైద్యం**: పేద కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధిలోకి రావాలంటే చంద్రబాబు సీఎం కావాలని తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. గురువారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని 38వ డివిజను శోధన్‌నగర్లో సంఘీభావ సదస్సు నిర్వహించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం గడిచిన 9ఏళ్ళుగా నిత్యం ప్రజల్లోనే ఉన్నానన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి పథకం ద్వారా ప్రతినెల రూ. 1500వందలు, తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకునే ప్రతి బిడ్డకి ఏడాదికి రూ.15వేలు, ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాసు సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అల్లాబక్షు, ఒంటేరు శ్రీనివాసరావు, అనిల్‌కుమార్, రియాజ్, వేలూరు కేశవ చౌదరి, మదార్, గౌస్‌మొహిద్దీన్, కరీముల్లా, మైను, దుర్గాప్రసాద్, షేక్ కరిముల్లా, కంసాని మల్లిఖార్జు నరెడ్డి, తిరుమల కోటేశ్వరరావు, కొండేటి శ్రీనివాసులురెడ్డి, సలీం, జీలు, అహ్మద్, వినయ్, మాధవ్, సుబ్ర మణ్యం, అశోక్, అబ్దుల్‌అజీజ్, జబ్బార్, బాబు, కళ్యాణ్, నాని, సతీష్, మహేష్‌రెడ్డి, జైగోకుల్, కృష్ణ, టి మల్లి, ప్రీతివర్ధన్, సైదాని, పద్మావతి, విష్ణుప్రియ, పఠాన్‌అబీదా, సుసాన్‌మేరీ, మౌనిక, ప్రభావతి, కోటేశ్వ రి, మీరా, కొండమ్మ, మంజుల, జయవాణి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జగనన్న ఆరోగ్య సురక్ష



**వింజమూరు, అక్టోబర్12, ప్రభాతవార్త**: వింజమూరు మండలంలో గత నెల 30నుండి ఈనెల 12వ తేదీ గురువారం వరకు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ఎంపిడిఒ రాజేష్‌బాబు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా ప్రజలకు వైద్యసేవలను అందించిన వైద్యాధికారులను, సిబ్బందిని సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 10 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 4447మంది శిబిరానికి వచ్చారని వారిలో 1021 మంది కంటి సమస్యలతో ఉన్నారని నిర్ధారించారన్నారు. 244మందికి మెరుగైన వైద్యం అవసరమైనందున రెఫర్ చేశారన్నారు. 1500మంది షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి ప్రభుత్వం అందిస్తున్న మందులను అందించి షుగర్ వ్యాధి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులు తెలిపారన్నారు. దాదాపు 10రోజులపాటు జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి సచివాలయ , పంచాయతీ, వైద్య, ఆరోగ్య, ఆశా వాలంటీర్‌లు, సచివాలయ వాలంటీర్‌లు, మహిళా పోలీసులు సమిష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేశామన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు అందరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సర్పంచ్ నల్లగొండ్ల సృజన వైద్యాధికారులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మురళీధర్, డాక్టర్ సాయితేజస్విని, డాక్టర్ సాయిమౌనిక, డాక్టర్ అన్వేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది , ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాపూరులో అజాది కా అమృత్ మహోత్సవ ర్యాలీ



**రాపూరు,అక్టోబరు12ప్రభాతవార్త**: మండల కేంద్రమైన రాపూరులో గురువారం అజాద్ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో బాగంగా మేరిమట్టి మేరీ దేస్ ర్యాలీ నిర్వహించారు. యంపీడీఓ కార్యలయం నుండి బజారు మీదుగా ఈ ర్యాలీ నిర్వహ ంచారు. స్వాతంత్ర సమరయో ధులను స్మరించుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాపూరు తహశిల్దార్ ప్రసాద్, మండలప్రజాపరిషత్ కార్యలయ పరిపాలనాధికారి సిహెచ్ శివ బాస్కర రావు, తెలిపారు. ఈ సందర్బంగా మండలంలోని 21 పంచాయితీల నుండి సేకరించిన మట్టిని అమృత్ కళశంలో వుంచి ర్యాలీలో ప్రదర్శించారు. మండలంలోని 21 పంచాయితీల నుండి సేకరించినమట్టిని డిల్లికి పంపనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు యంఇఒ గుండవోలు శ్రీనివాసులు,మండల విస్తరణాధికారి ఎన్.శ్రీనివాస రావు, మండల ప్రజాపరిషత్ కార్యలయం సినియర్ సహాయకుడు పి. చంద్ర,ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌రాజ్యలక్ష్మీ,పలువురు పంచాయితీ కార్యదర్శులు, వెలుగు సిసిలు శ్రీనివాసులు, మాధవి, విజయలక్ష్మీ, విఒఎలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహాత్మాగాంధి జాతియ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామ వాలంటీర్‌లు తదితరులున్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్



**బుచ్చి అక్టోబర్ 12ప్రభాతవార్త :** జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అద్భుతమైనదని ఎంపిడిఒ పెంచలశ్యామ్ తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని చెల్లాయపాళెం పంచాయితీ పరిధిలో గ్రామ సర్పంచ్ రజినీకాంత్ ఆద్వర్యంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని చెప్పారు. వాలింటర్ల అందరు గ్రామం మొత్తం సర్వే నిర్వహించి అనారోగ్యవంతులను గుర్తించి వారికి స్పెషలిస్టుల చేత వైద్యం అందించడం జరిగిందని అన్నారు. పేద ప్రజలకు ఇది ఒ అద్భుతమైన కార్యక్రమం అని అన్నారు. బిపి, షుగర్, ఇసిజి, రక్తపరీక్షలు, అన్ని ఉచితంగా చేసి వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అహ్మద్‌భాషా, స్పెషలిస్టు డాక్టర్లు, పంచాయితీ సెక్రటరీ నారాయణరావు, సెక్రటరీ శ్రీనివాసులురెడ్డి సూపర్ వైజర్ శకుంతల ఎంఎల్‌హెచ్‌పిలు చంద్రకళ, కృపాజ్యోతి, భాగ్యశ్రీ, రోజ్‌మణి, ఆశాలత, తనూజా, సురేష్, ఖరిముల్లా ,సచివాలయ సిబ్బంది, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## క్విజ్ పోటీలలో విజేత విద్యార్దుల ప్రతిభ



**పొదలకూరు అక్టోబర్ 12 ప్రభాతవార్త :** స్దానిక రామమందిరం వీధిలో గల విజేత ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు హైస్కూల్ విద్యార్దులకు గురువారం క్విజ్ పోటీలు నిర్వహించారు. 6 టీమ్స్ ఈ క్విజ్ పోటీలలో పాల్గోన్నాయి. ఈ క్విజ్ పోటీలకు అవసరమైన ప్రశ్నలు అపార అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే ప్రశ్నలు తయారు చేయబడ్డాయి. సి గ్రూప్ విద్యార్దులు 23 పాయింట్లతో అగ్రస్దానంలో నిలిచారు. సి గ్రూప్ లీడర్‌గా పదో తరగతి విద్యార్ది దీరజ్‌రెడ్డి వ్యవహారించారు. మిగిలిన 5 టీంలలోని విద్యార్దులు పోటాపోటీగా సమాధానాలు ఇచ్చారు. పోటీలను తిలకించేందుకు విచ్చేసిన తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను చూసి వారిని పాఠశాల ఉపాధ్యాయులను యాజమాన్యాన్ని అబినించారు. పోటీలలో గెలుపొందిన వారికి విజయలక్ష్మీ మరియు సివిఆర్ చే షిల్డ్స్ మరియు సర్టిఫికేట్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం పాల్గోన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో పేద ప్రజలకు మెరుగైన వైద్యం



**సీతారామపురం అక్టోబర్ 12 ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్య సమస్యకు స్దానికంగానే పరిష్కారం చూపడం జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్య ఉద్దేశమని జడ్‌పిటిసి సభ్యులు చెరుకుపల్లి రమణారెడ్డి పేర్కున్నారు. గురువారం మండలంలోని పబ్బులేటిపల్లి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గోన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత ్వం ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమాన్ని చేపట్టిం దని ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆవగాహన కల్పించడం ఆరోగ్య పరీక్షలు చేయించి ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి నైపుణ్యం గల వైద్యులు, పిహెచ్‌సి వైద్యులు సిబ్బందితో వైద్యపరీక్షలు చేయించి ఉచితంగా మం దులు పంపీణి చేయడం జరుగుతుందని అన్నారు. ఎవ్వరైన రోగులకు అవసరమైన చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు ఆరోగ్య శ్రీ నెట్‌వర్కఉన్న ఆసుపత్రులకు రెఫర్ చేసి ఉచితంగా వైద్య చికిత్సలు చేయించడం జరుగుతుందని అన్నారు. మెరుగైన వైద్యం అంది ఆరోగ్యంగా ఉండడానికి వీలౌతుందని అన్నారు. ఈకార్య క్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ రంగసుబ్బరాయుడు, ఇఒపిఆర్‌డి భార్గవి, సర్పంచ్ ఆదెయ్య, వైద్యాధికారిణి స్వప్న, వైసిపినాయకులు పోరుమామిళ్ళ కాశయ్య, సచివాలయం సిబ్బంది, ఎఎన్‌ఎంలు పాల్గోన్నారు.

## పోషకాహారంతో తల్లిబిడ్డ సురక్షితం



**బుచ్చి అక్టోబర్ 12 ప్రభాతవార్త:** పోషకాహారంతో తల్లిబిడ్డ క్షేమం అని సూపర్‌వైజర్ శకుంతల తెలిపారు. సూపర్‌వైజర్ శకుంతల నేతృత్వంలో మండలంలోని చెల్లాయపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పోషకాహార స్టాల్స్‌ను అంగన్‌వాడీ టీచర్లు ఏర్పాటు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్స్‌ను ఎంపిడిఒ పెంచలశ్యామ్, సర్పంచ్ రజినికాంత్ అధికారులు సందర్శించారు. తల్లుకు పోషణ కలిగిన బియ్యం ప్యాకిట్లు కూడా అందిస్తున్నట్లు అంగన్‌వాడీ కార్యకర్తలు తెలిపారు. ఈ సందర్బంగా బాలామృతం అందించారు. అలాగే గర్బవతులకు ఎప్పటికప్పుడు పోషకాహారం అందిస్తు వారికి ఆరోగ్య విషయంపై సూచనలు ఇస్తున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన పోషకాహారాన్ని రుచి చూసి అధికారులు వారిని ప్రశంసించారు. గర్బవతులను, తల్లులను డాక్టర్లు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ల భారతి, కె కామేశ్వరమ్మ, వి ,ప్రభావతి, ఎం ఎస్‌కె రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గోన్నారు.

## ప్రధానోపాధ్యాయిని పద్మ తులసి మృతి బాధాకరం



**కావలి, అక్టోబరు 12 ప్రభాతవార్త:** కావలి మున్సిపల్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మ తులసి అనారోగ్యంతో మృతి చెందడం ఎంతో బాధాకరమని కావలి వెంగళరావునగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ తెలిపారు. కావలి వెంగళరావునగర్‌లోని పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయిని పద్మ తులసి సంతాప సభ జరిగింది. ఈ సభలో పద్మ తులసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పద్మ తులసి ఉపాధ్యాయరాలుగా, ప్రధానోపాధ్యాయులుగా చేసిన సేవలు కొనియాడారు. పిల్లల పట్ల ఆమె చూపిన శ్రద్ధ, ఆప్యాయత, విద్యా ప్రమాణాలు పెంచడంలో ఎంతో కృషి చేశారన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బి.శాంతకుమారి, బి.శర్వాణి, కె.యస్.అంజాద్ ఆలి, టి.కొండారెడ్డి, షేక్ సాబిరా బేగం, ఎ.శ్రీలక్ష్మి, వై.రజని, కె.విజయలక్ష్మి, బి.సుమనా, ఎ.వి.సుబ్బయ్య, వై.ఏసురత్నం, షేక్ మహబూబ్ మస్తాన్, వి.హేమలత, షేక్ నసియా, సి.హెచ్.అనురాధ, కె.జయప్రకాష్, టి.కనకలక్ష్మి, జి.మారమ్మ తదితరులు పాల్గొని ఆమె సేవలు కొనియాడారు. రెండు నిమిషాల పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతాప సూచికంగా మౌనం పాటించారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## డిబిఎస్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసంపై శిక్షణా కార్యక్రమం



**కావలి రూరల్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** కావలి మద్దూరుపాడులోని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు, పాలిటెక్నిక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, సాఫ్ట్‌స్కిల్స్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస శిక్షణ నిపుణుడు, వాల్మీకి గ్రూప్ డైరెక్టర్ చంద్రశేఖర్ వాల్మీకి పాల్గొని శిక్షణ అందించారు. భాష ప్రావీణ్యం వ్యక్తి ప్రవర్తనతో పాటు విజయాన్ని ప్రభావితం చేసే తొమ్మిది లక్షణాలు గురించి వివరించి అవి అలవర్చుకోవాలని విద్యార్థులను కోరారు. కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం నుండి విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇప్పించడం ద్వారా ఉద్యోగాల ఎంపికలో ఉపయోగపడుతుందని తెలిపారు. నూరు శాతం ఉద్యోగ కల్పనే లక్ష్యంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాపరంగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. వాటిని అందిపుచ్చుకొని విద్యార్థులు బంగారు భవిష్యత్‌ను ఏర్పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి జి.రమేష్‌బాబు, వివిధ విభాగాలధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంయుక్త సేవా సంస్థ పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు



**కావలి రూరల్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో గురువారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కావలి మండలం సర్వాయపాళెం గిరిజన ప్రాంతంలో గిరిజనులకు కావలి రామమూర్తిపేటకు చెందిన కేదారి నరసింహారావు, శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె కేదారి మానస సహకారంతో అన్నదానం చేశారు. అలాగే కావలి పట్టణం వాయునందన ప్రెస్ ప్రాంతానికి చెందిన కె.సాయి సునీల్ పుట్టిన రోజు సందర్భంగా వారి అక్కయ్యలు కె.సునంద, సుష్మలు బాలకృష్ణారెడ్డినగర్‌లోని గిరిజనులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ నేడు తమ సంస్థ ద్వారా పేదలకు అన్నదానం చేసిన కె.మానస, సునంద, సుష్మలకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ రోజు పుట్టిన రోజు జరుపుకుంటున్న సాయిసునీల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేదారి శ్రీలక్ష్మి, షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో జరిగే సిపియం బహిరంగ సభను జయప్రదం చేయాలి

**కావలి, అక్టోబరు 12 ప్రభాతవార్త :** సిపియం నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మూడు పాదయాత్రలు నెల్లూరు నగరంలోని నర్తకి సెంటర్‌లో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు జరిగే బహిరంగ సభతో ముగుస్తాయని సిపియం జిల్లా కమిటీ సభ్యులు పసుపులేటి పెంచలయ్య తెలిపారు. ఈ నెల 2వ తేదిన గాంధీ జయంతి రోజున గుడ్లూరు మండలం చేవూరులో ప్రారంభించిన పాదయాత్ర, అలాగే సీతారామపురం మండలం బసినేనిపల్లిలో ప్రారంభించిన పాదయాత్ర, విరువూరు నుండి ప్రారంభమైన పాదయాత్ర అనేక మండలాలలో ప్రజల నుండి సమస్యలను తెలుసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. నెల్లూరు నగరంలో జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభలో సిపియం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభలో ప్రజలు, కార్మికులు, రైతులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## శాఖవరంలో జగనన్న సురక్షఆరోగ్య శిబిరం



**వలేటివారిపాలెం అక్టోబరు 12, ప్రభాతవార్త :** ప్రజలందరి బాగోగుల బాధ్యత ముఖ్యమంత్రి జగనన్నే తీసుకొన్నట్లు స్దానిక జెడ్పీటీసీ భారతి అన్నారు. బుధవారం మండలంలోని శాఖవరంలో జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్దానిక వైద్యాధికారిణి, సిబ్బందితోపాటు వైద్యనిపుణులు పాల్గొని వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ వైద్యనిపుణులు సైతం ప్రజల వద్దకే వచ్చి ఆరోగ్యవివరాలు సేకరించి వ్యాధినిర్ధారణపరీక్షలు వైద్యసేవలు అందించే కార్యక్రమం నిర్వహించడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని భారతి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం సొసైటీ అధ్యక్షుడు వడ్లమూడి రమేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## " జగనన్న ఆరోగ్య సురక్ష " మహోన్నత కార్యక్రమం



**కొడవలూరు అక్టోబర్ 12 ప్రభాతవార్త:** పేదల పక్షపాతిగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి " జగనన్న ఆరోగ్య సురక్ష "అనే మహోన్నత కార్యక్రమమును ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలిపిన డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు. కొడవలూరు మండలంలోని నార్త్‌రాజుపాలెం గ్రామ పంచాయితీలోని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో వారు ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి దగ్గరగా ఉండి వారికి పరిక్షలు చేయించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్య సమస్యలకు వారి వద్దకు వెళ్లి ఆరోగ్య సమస్యలను పరిష్యరించడం చాలా గర్యకారణం అని పేర్కొన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మరియు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ధన్యవాలాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో సుబ్రహ్మణ్యం, ఎపిపి గాలిజ్యోతి, ఎంపీటీసీ పోసంరెడ్డి అనీల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్లు , స్థానిక నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు మరియు గ్రామస్థులు పాల్గోన్నారు.

## నేడు జలదంకిలో జగనన్నకు చెబుదాం

**జలదంకి, అక్టోబర్12, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన జలదంకిలో శుక్రవారం స్పందన కార్యక్రమం జరుగనుందని ఎం.పి.ఇ.ఒ శ్రీధర్ ఒకప్రకటనలో తెలియజేశాడు. స్తానిక సచివాలయ ప్రాంగణంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం ఉదయం పదిగంటనుంచి మద్యాహ్నాం వరకు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ హాజరవుతారని కావున మండల ప్రజలు విరివిగా హాజరై సద్వినియోగం చేసుకోవాల్సిందిగ ఆయన కోరారు.

## ప్రతి అడుగు ప్రజల కోసం విజయవంతం



**కోవూరు, అక్టోబర్12 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో గురువారం ప్రతి అడుగు ప్రజల కోసం పాదయాత్రలో భాగంగా టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. అదేవిధంగా చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించడమే కాకుండా దానికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందించి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి సహకారం అందించాలని వారిని కోరారు. ఈ సందర్భంగా స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్థనలు కూడా నిర్వహించి చంద్రబాబు త్వరితగతిన జైలు నుంచి రావాలని ముస్లింలు కూడా మసీదులో ప్రార్థనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, నేతలు అశోక్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, నాగరాజు, షేక్ వాహిద్, జహంగీర్, ఆదిశేషారెడ్డి, కృష్ణప్రసాద్, నాగరాజు, వెంకటేశ్వర్లు, బాలరవి, నాటకరాణి వెంకట్, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, విజయ్‌బాబు, మురళి, టవికుమార్, సాధిక్, తదితరులు ఉన్నారు.

## స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**కోవూరు, అక్టోబర్12 ప్రభాతవార్త :** గ్రామ సచివాయాల్లో స్పందనలో వచ్చే అర్జీల పరిష్కారంపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో వాటికి పరిష్కారం చూపేలా తగు చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు-2 సచివాలయంలో గురువారం ఆయన పలు రికార్డులను పరిశీలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏ ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టిందో ఆ ఉద్దేశం నెరవేరాలంటే ప్రతి సచివాలయ ఉద్యోగి తమకు కేటాయించిన విధులు బాధ్యతలను సక్రమంగా నెరవేర్చాలన్నారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ ఉద్యోగులకు పలు సూచనలు చేశారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



**కోవూరు, అక్టోబర్12 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో గురువారం ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ సవందర్భంగా పాఠశాల విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ప్యానెల్ కమిటీ ప్రధానోపాధ్యాయులను, జిల్లా డిప్యూటీ విద్యాశాఖ అధికారి కె. ప్రసన్నలక్ష్మిలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు లయబద్ధంగా చేపట్టిన నృత్య రూపకాలు , విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి. అనంతరం ప్యానెల్ కమిటీ ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 10 ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే చంద్రబాబు అరెస్టు



**కోవూరు, అక్టోబర్12 ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజానీకంలో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేక కేలం రాజకీయ కక్షతోనే చంద్రబాబు నాయుడిని జైలుకు పంపడం జరిగిందని కోవూరు టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన అనేక కార్యక్రమాలు, దీంతో పాటు లోకేష్‌బాబు యువగళం పాదయాత్రతో వైసీపీ ప్రభుత్వంలో వణుకు బయలుదేరిందన్నారు. ఏ విధంగానైనా ఆధారాలు లేకున్నా చంద్రబాబు నాయుడు అరెస్టుకు ఒక పటిష్టమైన ప్రణాళికలు రూపొందించి జైల్లో పెట్టారన్నారు. దేశవ్యాప్తంగా చంద్రబాబు నాయుడు అరెస్టు సరికాదని ప్రతి ఒక్కరూ చెబుతున్నా ఈ ప్రభుత్వంలో మాత్రం ఎటువంటి స్పందన లేదన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజానీకం రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని తీర్మానించుకున్నారన్నారు. త్వరలోనే చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదల కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గతంలో పోతిరెడ్డిపాలెం గ్రామంలోని వైసీపీ నాయకులు పెన్నానది పొర్లుకట్టను ధ్వంసం చేసి ఆ మట్టిని అమ్ముకున్నారని, ఈ కారణంగానే పెన్నానదికి వచ్చిన వరదల కారణంగా ఈ ప్రాంతంలో గండ్లు పడి పోతిరెడ్డిపాలెం, కోవూరు పడుగుపాడు నీట మునిగాయన్నారు. ప్రస్తుతం రాత్రి వేళల్లో వైసీపీ నాయకులు యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నా సంబంధిత శాఖ అధికారుల్లో ఎటువంటి స్పందన లేదన్నారు. ఇటువంటి వారికి ప్రజలే బుద్ధి చెప్పే రోజు దగ్గరలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, నేతలు అశోక్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, నాగరాజు, షేక్ వాహిద్, జహంగీర్, ఆదిశేషారెడ్డి, కృష్ణప్రసాద్, నాగరాజు, వెంకటేశ్వర్లు, బాలరవి, నాటకరాణి వెంకట్, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, విజయ్‌బాబు, మురళి, టవికుమార్, సాధిక్, తదితరులు ఉన్నారు.

## ట్రాన్స్ ఉద్యోగి విజయ్‌బాబు హఠాన్మరణం



**కోవూరు, అక్టోబర్12 ప్రభాతవార్త :** కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో విద్యుత్ శాఖలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న విజయ్‌బాబు గురువారం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఈ మేరకు విజయ్‌బాబు మృతదేహాన్ని కోవూరు ట్రాన్స్‌కో శాఖ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు విజయకుమార్‌రెడ్డి, డీఈలు సతీష్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు , తదితరులు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతిని తెలియజేశారు.

## మా కుటుంబాన్ని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ అంతమొందించాలని కుట్ర



**నెల్లూరు అక్టోబర్ 12, ప్రభాతవార్త-వైద్యం :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్‌కుమార్‌యాదవ్ మా కుటుంబాన్ని అంతమొందించాలని కుట్రలు చేస్తున్నాడని తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు కప్పిర శ్రీనివాసులు, నగర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రేవతిలు ఆరోపించారు. గురువారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో కప్పిర విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము వైసీపీలో చేరలేదనే కక్షతోనే అనిల్ కొందరికి సుపారీ ఇచ్చినట్లు తమ వద్ద పక్కా సమాచారం ఉందన్నారు. అందులో భాగంగానే ఇద్దరు వ్యక్తులు తమ ఇంటి వద్ద రెక్కీ నిర్వహించారని, అందుకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలను మీడియా ముందుంచారు. ఎమ్మెల్యే అవినీతిని ప్రశ్నించినందుకు తమపై కక్ష పెంచుకుని హత్య చేయించేందుకు చూస్తున్నాడన్నారు. గతంలో కార్పొరేషన్ ఎన్నికల సమయంలో తమని అనేక ఇబ్బందులకు గురి చేశాడన్నారు. యాదవ సామాజికవర్గానికి చెందిన తమను మహిళల చేత హత్య చేసేందుకు ప్రయత్నించి విఫలమైయ్యారన్నారు. తమకు తమ కుటుంబానికి ఏమైనా జరిగితే దానికి ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, నగర నియోజకవర్గ అధ్యక్షుడు మామిడాల మధు, పిట్టి సత్యనాగేశ్వరరావు, కాకర్ల తిరుమలనాయుడు, ఉచ్చి భువనేశ్వర్‌ప్రసాద్, ప్రశాంత్, జహీర్, బాబుగౌడ్, జ్ఞానేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజమే జగనన్న లక్ష్యం



**ఆత్మకూరు, అక్టోబర్12, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడా లేనంతగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్యసేవలను ప్రజలందరికీ చేరువచేసి ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎంజిఆర్ మెమోరియల్ మున్సిపల్ బస్టాండ్ సమీపంలోని అరుందతీయవాడ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అందజేస్తున్న వైద్యసేవలగురించి వైద్యులను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లో సుమారు వెయ్యిమంది ఒపి నమోదు అయ్యిందన్నారు. ప్రజలకు వైద్యం కోసం అప్పు చేయాల్సిన పరిస్థితి రాకుండా అందరికి వైద్యం అందించడమే లక్ష్యమని , ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో పొదు మహిళల ద్వారా ఏర్పాటు చేసిన ఆహా క్యాంటిన్‌ను ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి ప్రారంభించారు. క్యాంటీన్‌లో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను రుచి వారిని అభినందించారు. ఇలాంటి క్యాంటీన్‌లు ఏర్పాటు చేయడం ద్వారా అటు ప్రజలకు ఇటు నిర్వాహకులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వీటిపై విస్తృత ప్రచారం చేయాలని వారికి సూచించారు . తినుబండారాలను తీసుకువచ్చేందుకు ప్లాస్టిక్‌ను వినియోగించకుండా వాటికి ప్రత్యామ్నాయ పేపర్ బ్యాగ్‌లను వినియోగించాలని సూచించారు. అర్బన్ మార్కెట్‌లో పొదుపు మహిళలు తయారు చేసిన పలు రకాల తినుబండారాలను , వస్తువులను పరిశీలించి వారిని అభిఆనందించారు. మెప్మా ద్వారా రుణాలు పొందిన మహిళలు తమ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఇలాంటి అర్బన్ మార్కెట్‌లు ఎంతగానో సహకరిస్తాయన్నారు. ఆత్మకూరు అభిరామ్ హాస్పెటల్ నిర్వాహకుడు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్ తమ సొంత నిధుతో అందజేసిన క్రీడా దుస్తులను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి విద్యార్థులకు అందజేసి క్రీడల్లో రాణించాలని ప్రోత్సహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి అందరి అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో 175కు 175 స్థానాల్లో తప్పక విజయం సాధిస్తామన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో నాలుగు సంవత్సరాలుగా కేసు నడుస్తోందని ప్రస్తుతం ఆ విషయం లో ఆరెస్ట్ చేస్తే రాజకీయ కక్షసాధింపు అంటూ చెబుతున్నారనా న్నరు. అవినీతి జరిగిందని ఆధారాలతో అరెస్ట్ చేయడం జరిగిందని, ఇందులో రాజకీయ కక్షఅంటూ ఏమీ లేదని, కేసు దర్యాప్తు విషయంలో అన్ని రకాలుగా ఆలోచించి అధికారులు చర్యలు తీసుకున్నారని వివరించారు.

## మెనూను అన్ని పాఠశాలల్లో అమలు చేయాలి



**కోవూరు, అక్టోబర్12 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజన పథకాన్ని డిప్యూటీ విద్యాశాఖ అధికారి కె. ప్రసన్నలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముదనద పథకం కింద అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నూతన మెనూను అమలు చేయడం జరిగిందని, దీనిని తప్పకుండా ఆయా పాఠశాలల ఏజెన్సీలు అమలు చేయాలన్నారు. ప్రస్తుతం మారిన మెనూ కారణంగా భోజనం తినే విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. ఈ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించుటకే వర్క్‌షాప్‌లు



**కోవూరు, అక్టోబర్12 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఇటువంటి వర్క్‌షాప్‌లు తమ కళాశాలలో నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఈసీ విభాగం ఆధ్వర్యంలో ఎంబెడెడ్ సిస్టమ్స్‌పై వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి వర్క్‌షాప్‌ల వలన విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్ రిసోర్స్ పర్సన్ ఆర్. వికాస్‌రెడ్డి , ఈసీ విభాగాధిపతి డాక్టర్ యు. పెంచలరెడ్డి విద్యార్థులకు కొన్ని సాంకేతికపరమైన అంశాలపై అవగాహన కల్పించారు.

## కీళ్ళనొప్పులకు ఉపశమనం



**నెల్లూరు అక్టోబర్ 12, ప్రభాతవార్త-వైద్యం** కీళ్ళ నొప్పులను గుర్తించిన వెంటనే వైద్యం చేయించుకుంటే ఉపశమనం పొందవచ్చని నారాయణ హాస్పిటల్స్ ఆర్థోపెడిక్స్ విభాగం వైద్యులు జాకీర్‌హుస్సేన్ అర్షద్ పేర్కొన్నారు. గురువారం నారాయణ ఆసుపత్రిలో ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం సందర్భంగా ఆ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్స్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాకీర్‌హుస్సేన్ అర్షద్, ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి హరిప్రసాద్‌రెడ్డిలు మాట్లాడుతూ కీళ్ళు, వాటి కణజాలానికి సంబంధించిన సమస్య అని, ఇందులో చాలా రకాల వ్యాధులు ఉన్నాయని, అందులో ముఖ్యమైనవి ఆస్టియో ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, స్పాండ్లైలో ఆర్థరైటిస్, గౌట్‌లన్నారు,. పిల్లల్లో వచ్చే ఆర్థరైటిస్ ఇలా రకరకాల ఆర్థరైటిస్‌లు ఉన్నాయన్నారు. ప్రస్తుతం జీవనశైలి మార్పులతో ఈ ఆర్థరైటిస్ వ్యాధి అన్ని రకాల వయస్సుల వారికి వస్తుందన్నారు. కీళ్ళనొప్పులను సకాలంలో గుర్తించి మొదట దశలో చికిత్స తీసుకుంటే మంచిదని, లేకపోతే ప్రధానమైన కీళ్ళు దెబ్బతినే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. కొన్ని సందర్భాల్లో శస్త్రచికిత్సలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. నారాయణలో జాయింట్ రీప్లేస్‌మెంటు, సర్జన్ల కన్సల్టేషన్, డిజిటల్ ఎక్స్‌రే ఉచితంగా చేస్తున్నామన్నారు. వైద్యులు సూచించిన వారికి రూ.1200వందల ఖర్చు గల పరీక్షలు రూ.900వందలకే చేస్తున్నామన్నారు. శస్త్రచికిత్సలు అవసరమైనవారికి 25శాతం రాయితీని ఇస్తున్నామని, ఈహెచ్‌ఎస్ కార్డు కలిగిన వారికి పూర్తిగా ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తామని తెలిపారు. ఈ సదుపాయం ఈనెలాఖరు వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆ ఆసుపత్రి అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుప్రజ, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్లు విష్ణువర్ధన్‌రెడ్డి, హరికృష్ణారెడ్డి, ఏజీఎం ఏసి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 15 నుండి శ్రీ ఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



**బుచ్చి అక్టోబర్ 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం కాశీపాళెంలోని శ్రీఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ దేవస్థానంలో 19 వ సంవత్సరం శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు అద్యక్షులు బండారు వేణుగోపాల్ తెలిపారు.గత 19 సంవత్సరాలు ఆర్యవైశ్యుల సహకారంతోఈకార్యక్రమాలు అద్భుతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల 15 వ తేది కలశస్థాపన కన్యకాపరమేశ్వరీ అమ్మవారి అలంకారం, 16 వ తేది రాజరాజేశ్వరీ అలంకారం, 17 వ తేది అన్నపూర్ణ అలంకారం వెన్నెతో 18 వ తేది శ్రీభవానీ అలంకారం, 19 వ తేది గాయత్రిదేవి అలంకారం, 20 వ తేది శ్రీమహాలక్ష్మి అలంకారం,21 వ తేది శ్రీసరస్వతీ అలంకారం,22 వ తేది దుర్గాష్టమి అలంకారం, 23 వ తేది శ్రీమోహిని అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమాలను కార్యదర్శులు సరాబు వెంకట నాగేశ్వరరావు, అమర్తలూరు రాజారమేష్ పర్యవేక్షించనున్నారు. అలాగే పాలక వర్గ సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించనున్నారు. గౌరవాద్యక్షులుగా సరాబు సీతయ్య, మొగళ్లూరు వెంకట శేషయయ్య, తిరివీధి రాదాకృష్ణయ్య, ఉపాధ్యాక్షులు గాదంశెట్టి శ్రీనివాసులు, వేముల సురేంద్ర, కార్యదర్శి సరాబు వెంకట నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులు కూరపాటి శశికుమార్,బల్లాని వెంకటరామయ్య, కోశాధికారి అమర _లూరు రాజారామేష్, ఉపకోశాదికారి సరాబు నాగేంద్ర ప్రసాద్ పర్యవేక్షించనున్నారు.భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రలు కావాలని పిలుపునిచ్చారు.

## 15 నుండి శ్రీకలువాయమ్మ దేవస్థానం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**కలువాయి అక్టోబర్ 12 ప్రభాతవార్త** కలువాయి గ్రామ దేవత మహిమాన్విత శక్తి స్వరూఫిణి పిలిచినా పలికే తల్లి భక్తుల ఆరాద్య దైవంగా వెలుగుందుతున్న శ్రీకలువాయమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఈనెల 15 నుండి 24 వరకు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు పూజారులు గురువారం తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం,అష్టోత్తర సహస్రనామ పూజా కార్యక్రమాలు సాయింత్రం ప్రతి రోజు అమ్మవారికి విశేష అలంకరణ అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉభయకర్తల ఆద్వర్యంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.కార ్యక్రమాలలో బాగంగా 15 న గ్రామ శక్తి కలువాయమ్మ అలంకారంతో ప్రారంభమై 16 న బాలత్రిపుర సుందరిదేవి,17 అన్నపూర్ణాదేవి,18 వ తేది గాయిత్రి దేవి,19 మహాలక్ష్మిదేవి,20 సరస్వతీదేవి,21 లలితా త్రిపుర సుందరిదేవి 22 దుర్గాదేవి,23 మహిషాసుర మర్దని,24 శ్రీరాజరాజేశ్వరీ అమ్మవార్ల అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు వారు తెలిపారు.సాయింత్రం ప్రతి రోజు అమ్మవారి పల్లకీసేవ కార్యక్రమం జరగనుందని చెప్పారు.భక్తులు ఈకార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని అన్నారు. అనేక సంవత్సరాల నుండి అమ్మవారి మూల విరాట్‌కు ఎటువంటి పోటోలు వీడియాలు చిత్రీకరించకుండా దర్శించుకోవడం ఈ ఆలయంలో ప్రత్యేకత.

## కామాక్షితాయి సేవలో ఇన్వెస్టె ఇండియాడిపార్ట్మెంట్ ఆప్ ఇండస్ట్రీ డిల్లీకి చెందిన ఆరాధన



**బుచ్చి అక్టోబర్ 12 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయిని ఇన్వెస్ట్ ఇండియా, డిపార్మెంట్ ఆప్ ఇండస్ట్రీ డిల్లి ఆరాధన గురువారం సాయింత్రం స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యంనాయుడు,ఆలయ ఇఒ గిరికృష్ణా, వారిని స్వాగతించి వారి గోత్రనామాలతో పూజలు చేయించి వారికి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## ఆర్వో ప్లాంట్‌ను బాగుచేయండి



**ముత్తుకూరు, అక్టోబర్12, ప్రభాతవార్త** మండలంలోని కృష్ణపట్నం పంచాయతీలో ఆదాని పోర్టు యాజమాన్యం ఏర్పాటు చేసియున్న ఆర్వో ప్లాంట్‌ను పునరుద్ధరించి గ్రామస్తులకు వెంటనే త్రాగు నీరు అందజేయాలని గురువారం ప్లాంట్ వద్ద గ్రామస్తులు నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా మామిడాల శ్రీనివాసులు,పసుపులేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఊరు గొప్ప పేరు దిబ్బ అనే చందాగా కృష్ణపట్నం గ్రామం ఉందని ప్రపంచ పటంలోని కృష్ణపట్నం ప్రఖ్యాతిగాంచి ఉంటే కృష్ణపట్నంలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని అన్నారు.పోర్టు యాజమాన్యం ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ నెలకు 10రోజులు మరమ్మత్తులకు గురికావడంతో గ్రామస్తులు త్రాగునీటికోసం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామం అభివృద్ధి కోసం సిఎస్ఆర్ నిధులు 3కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అవి ఎక్కడెక్కడ ఖర్చు పెట్టారో ప్రశ్నార్ధకంగా మారిందన్నారు?గతంలో పోర్టు యాజమాన్యం గ్రామాల్లో వీధివీదికి మంచినీటి సరఫరా చేస్తూ ఉండేదని ఇప్పుడు ఆ నీరు కూడా ట్యాంకర్ల ద్వారా రావడంలేదన్నారు. బొగ్గు పొల్యూషన్ వల్ల చర్మవ్యాధులతోపాటు ప్రాణాంతక వ్యాధులు కూడా వస్తున్నాయన్నారు.పంచాయతీ కార్యదర్శి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి డ్రైనేజీ పూడికతీత, వీధి లైట్లు,త్రాగునీరు సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.వీధి కుళాయిలు అక్కడక్కడా మరమ్మత్తులకు గురికావడంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వారు అన్నారు.పంచాయతీ సమస్యలపై వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దృష్టికి,మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపాలెం సుబ్బయ్య,పసుపులేటి గోవిందయ్య,చింతాల రమణయ్య,అక్కయ్యగారి అంకయ్య,కట్టా గోపి,భవాణిశంకర్, రాగాల రాజశేఖరం,పి.చిన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు జలదంకిలో జగనన్నకు చెబుదాం

**నెల్లూరు అర్బన్, అక్టోబరు 12, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమాన్ని శుక్రవారం జలదంకిలో నిర్వహిస్తున్నామని జిల్లా పరిషత్ సీఈఓ బి.చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. జలదంకి తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆర్.కూర్మనాథ్ ప్రజల నుంచి అర్జీలు తీసుకుంటారని, జిల్లా మండల స్థాయి అధికారులు హాజరయ్యే ఈ కార్యక్రమంలో జలదంకి మండల పరిధిలోని గ్రామాల ప్రజలు తమ సమస్యలపై అర్జీలను అందజేయాలని ఆయన కోరారు. జలదంకి మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఈఓ చిరంజీవి కోరారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను ప్రణాళికబద్ధంగా అమలు చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 12, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్దేశించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అన్ని సచివాలయాల పరిధిలో పటిష్టంగా అమలు చేయాలని, వైద్య సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా అధికారులు, సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షించాలని నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలోని స్థానిక అల్లీపురం, ఎన్టీఆర్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాలలో రేపు జరగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా జరగాల్సిన ఏర్పాట్లను కమీషనర్ వికాస్ మర్మత్ గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాల ద్వారా అందించాల్సిన సేవలపై సిబ్బందికి కమీషనర్ అవగాహన కల్పించారు. సచివాలయాల పరిధిలోని కార్యదర్శులు, వాలంటీర్లు, మెప్మా, ఆశా సారధ్యంలో ఇంటింటికి తిరి కుటుంబ సభ్యుల ఆరగ్యో వివరాలను తెలుసుకుని, వైద్య సేవలు అవసరమైన వారికి టోకెన్లు అందించారని తెలిపారు.వైద్య శిబిరాల్లో పరీక్షలు, వైద్య సేవలు, హెల్ఫ్ డెస్క్, ఉచితంగా మందులు అందజేయాలని కమీషనర్ వివరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ శర్మద, ఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ, డాక్టర్ జియాబాయి, టీపీఆర్‌ఓ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను ప్రణాళిక బద్ధంగా చేపట్టండి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 12, ప్రభాతవార్త** నగర వ్యాప్తంగా పారిశుధ్య పనులను ప్రణాళికబద్ధంగా చేపట్టాలని నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక అన్నమయ్య కూడలి నుంచి గొలగమూడి మార్గంలోని వీపీఆర్ కళ్యాణ మండపం వరకు గురువారం ఉదయం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికంగా జరుగుతున్న పారిశుధ్య పనులను కమీషనర్ పర్యవేక్షించి అధికారులు, సిబ్బందికి వివిధసూచనలు జారీ చేశారు. స్థానిక డివిజన్లలో రోడ్డు వెంట పెద్ద మొత్తంలో వ్యర్థాలు తగిన చర్యల తీసుకోవాలని అధికారులను కమీషనర్ ఆదేవించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, నగర పాలక సంస్థ శానిటరీ సూపర్‌వైజర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ వామపక్షాల ఆందోళన



**నెల్లూరు, అక్టోబరు12 ప్రభాతవార్త-విద ్య** పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణం తగ్గించాలని డిమాండ్‌చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం నగరంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్ లో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వ ఫైఫల్యాలను తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. సిపిఐఎంల్ నాయకులు పసుపులేటి యానాదయ్య, సిపిఐ నాయకులు సిరాజ్‌లు మాట్లాడుతు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళనల్లో భాగంగా నేడు ర్యాలీ, కరపత్రాల పంపిణీ చేపట్టటం జరిగిందన్నారు. ప్రజా వ్యతిరేఖ విదానాలు అవలంబిస్తున్న పార్టీలు మట్టిలోకలిపోక తప ్పదని, రానున్న ఎన్నికల్లో వైకాపాకు కూడా ఇదే గతి పడుతుందని జోస్యం చెప్పారు. పెంచిన విద్యుత్ చార్జీలను తక్షనం తగ్గ ్గించాలని, విద్యుత్‌స్మార్ట్‌మీటర్ల అంశాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ట్రూఅప్‌చార్జీలు, విద్యుత్ సర్ధుబాటు చార్జీలను రద్దుచేయ్యాలన్నారు. గాంధీపార్కు, ఎసీసెంటర్, ట్రంక్‌రోడ్డు మీదుగా గాంధీ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.శరవణ, పి.కొండమ్మ, హాఫీజ్, సంధిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొండారెడ్డిపాలెం టీచరుకు సన్మానం

**వలేటివారిపాలెం అక్టోబరు 12, ప్రభాతవార్త :** మండలంలోని కొండారెడ్డిపాలెం టీచరు గీతామాధురిని ఈ ఏడాది ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయినిగా ప్రకటించింది.ఈ మేరకు సెప్టెంబరు 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆమెకు అవార్డును ప్రధానం చేసింది.ఇందులో బాగంగా బుధవారం కొండారెడ్డిపాలెం పాఠశాల ఆవరణలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ప్రధానోపాధ్యాయుడు మన్నం మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ మాధవరావు,ఎంఈవోలు రవికుమార్, మల్లికార్జునలు ముఖ్యఅతిథులుగా పాల్గొని అవార్డు గ్రహీత గీతా మాధురిని ప్రశంసించారు.సభానంతరం ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.కొండారెడ్డిపాలెం పాఠశాల తరపున వీవీపాలెం ఎమ్మార్సీ కి రూ.5వేలు విలువ చేసే డిన్నర్ సెట్ మెటీరియల్‌ను అందచేశారు.

## బాలల హక్కుల, పరిరక్షణపై అన్ని శాఖల అధికారులతో పునఃసమీక్ష

**నెల్లూరు టౌన్, అక్టోబరు 12, ప్రభాతవార్త** జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ మహిళా ప్రాంగణం నందు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమీషనర్ బి.పద్మావతి ఆన్‌లైన్ డిపార్టుమెంట్స్‌తో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమీషనర్ బి.పద్మావతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆన్‌లైన్ డిపార్టుమెంట్(17శాఖలు) రివ్యూలో హక్కుల పరిరక్షణ, విద్య ఆరోగ్యం, శ్రేయస్సు, కమీషన్ అనేది బాలల హక్కుల పరిరక్షణ కొరకు స్టేట్ లెవల్‌లో 0-18 వయస్సు గల వారిచే పని చేస్తుందన్నారు. బాలలందరూ స్కూల్‌లో ఉండాలని, 0-14 వయసు బాలలు నిర్భంద ప్రాధమిక విద్య హక్కు చట్టం చేయబడింది. మన ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. కావున బడి బయట బాలలను పర్యవేక్షణ కొరకు ఈ వ్యవస్థను మనము ఉపయోగించుకోవాలని ఆశా వర్కర్, అంగన్‌వాడీ టీచర్, ఆరోగ్య కార్యకర్తల ద్వారా బడి బయట పిల్లలనుగుర్తించి మండల విద్యాశాఖాధికారి ని తీసుకెళ్లి బడిలో చేర్పించాలన్నారు. వీధి బాలలను గుర్తించుట కొరకు స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించడం డ్రగ్ అబ్యూస్‌కు సంబంధించి 100 కిలోమీటర్స్ ప్రాంతంలో బార్ అండ్ రెస్టారెంట్స్ ఉండకుండా చూడాలని డ్రగ్ అబ్యూస్‌కు సంబంధించి కౌన్సెలింగ్ పునరావాస కేంద్రాలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసి ఉన్నామని చెప్పారు. సైబర్ నేరాలు సంబంధించి సెల్‌ఫోన్‌కి పిల్లల దత్తత అవ్వకుండా ఫైబర్ నేరాలపై దృష్టి పెట్టి వచ్చే నెలఆచఱనలోకి తీసుకొస్తామని అన్నారు. బాల్య వివహాల నిషేధ చట్టం -2006 జీవో ఎంఎస్ నెంబరు 31 గురించి టీనేజ్ ప్రెగ్నెసీ గురించి అన్ని శాఖలతో బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమీషనర్ బి.పద్మావతి, ఐసీడీఎస్ జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారణి బి.హేమ సుజన, జిల్లా విద్యాశాఖ ఆర్‌ఎస్ గంగా భవాని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎం.పెంచలయ్య, ఆర్‌ఐఓ ఏ.శ్రీనివాసులు, ఐటీడీఏ పీవో రాణి మందా, డీసీఎల్ ఎం.వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ఏ పీఓ ఉషారాణి, సాంఘిక సంక్షేమ శాఖ ఇన్‌ఛార్జి ఉపసంచాలకులు రమేష్, డీపీఓ డి.సుబ్రహ్మణ్యం, సీడబ్ల్యూసీ షేర్ పర్సన్ టి.మాధవి, జేజేబి సభ్యులు వి.చెన్నయ్య, ఐసీడీఎస్ ప్రాజెక్టు, సీడీపీఓలు సూపర్‌వైజర్లు బాలల సంరక్షణ అధికారి బి.సురేష్, పాల్గొన్నారు.